



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
జూలై 31, 2025


సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## కాంగ్రెస్ ధారాదత్తం చేసింది

**పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను మేం తిరిగి తీసుకొస్తాం**

**రాజ్యసభలో అమిత్ షా**

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌పై రాజ్యసభలో 16 గంటల చర్చకు ప్రభుత్వం తరపున సమాధానంగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ పాపం కాంగ్రెస్‌దే అని ధ్వజమెత్తారు. " దేశ భద్రత అనేది కాంగ్రెస్ ప్రాధాన్యతాంశాల్లో అస్సలు లేదు. ఓటు బ్యాంక్, బుజ్జగింపు రాజకీయాలు మాత్రమే కాంగ్రెస్ అజెండా. వీటిపై మాత్రమే కాంగ్రెస్ దృష్టిపెట్టి జాతీయభద్రత వంటి మిగతా కీలకాంశాలను గాలికొదిలేసింది.



## లిక్కర్ స్కామ్.. 11 కోట్ల డంప్

**బెజవాడకు నగదు, వరుణ్ తరలింపు**

**12 అట్ట పెట్టెల్లో నోట్ల కట్టలు**

**ఫామ్‌హౌస్ యజమాని కసిరెడ్డి మిత్రుడే**

**విజయవాడకు నగదు, వరుణ్ తరలింపు**

**ఏసీబీ కోర్టుకు సిట్ సమాచారం**

అమరావతి:దేశంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయి. కానీ మొట్టమొదట సారిగా స్కామ్‌కు సంబంధించిన నగదు పెద్ద మొత్తంలో దర్యాప్తు అధికారులకు దొరికిపోయింది. కేసులో నిందితుడు ఇచ్చిన సమాచారంతో జరిపిన సోదాల్లో నోట్ల కట్టలు వెలుగు చూశాయి. జగన్ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణంలో ముడుపులు వసూలు చేసి దాచిన రూ.11 కోట్ల నగదు డంప్ బయటపడింది. హైదరాబాద్ శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో



# ఉచితాల కోసం కొత్త డిస్కమ్

- రాష్ట్రం యూనిట్‌గా ఏర్పాటు చేయాలని సూచన
- వ్యవసాయానికి, ఇళ్లకు, స్కూళ్లు, కాలేజీలకిచ్చే ఉచిత విద్యుత్ దీని పరిధిలోకి..
- విద్యుత్ రంగంలో సంస్కరణలు తప్పనిసరి అని స్పష్టీకరణ
- రుణాలపై వడ్డీ భారం తగ్గేలా చర్యలు చేపట్టాలన్న సీఎం
- విద్యుత్ శాఖపై డిప్యూటీ సీఎం భట్టితో కలిసి సమీక్ష

హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా మరో విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కమ్) ఏర్పాటు కానుంది. వ్యవసాయానికి, ఇళ్లకు 200 యూనిట్ల వరకు, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలకు ఇచ్చే ఉచిత విద్యుత్‌ను పర్యవేక్షించేందుకు వీలుగా ఒక ప్రత్యేక డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇది రాష్ట్రం యూనిట్‌గా పని చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా పర్యవేక్షిస్తుందని చెప్పారు. డిస్కమ్‌ల స్థితిగతులు, ఆర్థిక క్రమశిక్షణ మెరుగుపడాలంటే విధిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.ఏవివిధ ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలపై వడ్డీ భారం తగ్గించుకునేందుకు వీలుగా రీస్ట్రక్చరింగ్‌కు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించా రు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీలు హరీశ్, కృష్ణభాస్కర్.. డిస్కమ్‌ల సీఎండీలు ముషారఫ్, వరుణ్‌రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, రెడ్‌కో ఎండీ అనిల తదితరులతో సీఎం సమీక్ష జరిపారు.

2లో

## పోరుబాటలో పార్టీ సైతం

- బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చలో ఢిల్లీ
- ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొననున్న పీసీసీ చీఫ్, ఇతర నేతలు
- ధర్నా కోసం ప్రత్యేక రైలు.. ప్రతి జిల్లా నుంచి 50 మంది తరలింపు
- సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్ భేటీ

2లో

## రాజాసింగ్ రీ ఎంట్రీకి ప్రయత్నిస్తున్నారా..?

- గోషామహల్‌లో ఉప ఎన్నిక రాదన్న ఎమ్మెల్యే
- బీజేపీ నాయకత్వం పిలిస్తే కలవడానికి సిద్ధమని వ్యాఖ్య

హైదరాబాద్: గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తిరిగి కమలం గూటికి చేరడానికి ప్రయత్నిస్తున్నారా? బీజేపీ జాతీయ నాయకత్వం ఆహ్వానిస్తే కలవడానికి సిద్ధమవుతున్నారా.. అంటే ఆయన వ్యాఖ్యలను బట్టి చూస్తే అవుననే అనిపిస్తోంది. పార్టీ అధిష్టానంపై ధిక్కార స్వరం వినిపించి బహిష్కరణ వేటుకు గురైన రాజాసింగ్ మళ్లీ కాషాయతీర్థం పుచ్చుకునే దిశగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.



## బీజేపీలో సినీ నటి ఖుష్బూకు మరో కీలక పదవి!

- తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమించిన బీజేపీ
- జేపీ నడ్డా ఆమోదంతో కొత్త కార్యవర్గాన్ని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన
- ఖుష్బూ సహా 14 మంది ఉపాధ్యక్షులుగా నియామకం



ప్రముఖ సినీ నటి, బీజేపీ నాయకురాలు ఖుష్బూకు పార్టీలో కీలక పదవి లభించింది. ఆమెను తమిళనాడు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ బీజేపీ నిర్ణయం తీసుకుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదంతో కొత్త రాష్ట్ర కార్యవర్గాన్ని నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయనార్



# అపార వనరులున్నాయ్.. పెట్టుబడులతో ఏపీకి రండి

- సింగపూర్ పర్యటన చివరి రోజు దిగ్గజ సంస్థలు, బ్యాంకర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- రాష్ట్రంలో ప్రాంతాలవారీగా పెట్టుబడుల అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్.. 4 రోజుల్లో 26 భేటీలు
- పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశాలు

అమరావతి:రాష్ట్రంలో అపార వనరులున్నాయని, వ్యాపార అభివృద్ధికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. సింగపూర్ పర్యటనలో చివరిరోజు బుధవారం పలు దిగ్గజ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, బ్యాంకర్లతో చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వర్తక, వాణిజ్య, పరిశ్రమల ఏర్పాటు అవకాశాలు, అందుబాటులో ఉన్న వనరుల గురించి వివరించారు. ప్రాంతాల వారీగా పారిశ్రామిక, వాణిజ్య ప్రణాళికలను

## పదోన్నతులతో పోస్టుల భర్తీకి జేఏసీ డిమాండ్



**రాష్ట్ర విభజన తర్వాత దేవాదాయ శాఖకు నాలుగు ఆర్జేసీ పోస్టుల మంజూరు**

**భర్తీ అయింది ఒక్కటే.. పత్తా లేని మిగతా పోస్టులు**

హైదరాబాద్: దేవాదాయ శాఖలో ఏళ్లుగా పోస్టులు, పోస్టింగ్‌ల పంచాయితీ సాగుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలంగాణ దేవాదాయ శాఖకు ఒక కమిషనర్, మూడు అడిషనల్ కమిషనర్(ఏడీసీ), 4 రీజినల్ జాయింట్ కమిషనర్(ఆర్జేసీ)తోపాటు డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్ స్థాయి పోస్టులు మంజూరయ్యాయి. ఈ పోస్టులు అత్యంత కీలకం. అయితే పైస్థాయిలో ఉండే పోస్టుల్లో కమిషనర్/డైరెక్టర్, ఏడీసీలు మినహా... తర్వాతి స్థానంలో ఉండే ఆర్జేసీ పోస్టులకు సంబంధించి దశాబ్దకాలంగా ఎలాంటి స్పష్టత లేకుండాపోయింది. వేములవాడ, భద్రాచలం, యాదగిరి



## ఘటనలు, ఫిర్యాదులు, కేసులు, అరెస్టుల వివరాలు మా ముందుంచండి

**14 నెలల కిందటి ఘటనలో..నిన్న ఫిర్యాదు... కేసు... ఆ వెంటనే అరెస్టా..?**

**తురకా కిషోర్ విషయంలో పోలీసుల తీరుపై హైకోర్టు విస్మయం**

**అసలు కిషోర్‌పై ఎన్ని కేసులు నమోదయ్యాయి**

**పల్నాడు జిల్లా ఎస్పీకి హైకోర్టు ఆదేశం**

అమరావతి: వైఎస్సార్‌సీపీ నేత తురకా కిషోర్‌పై కేసుల మీద కేసులు పెడుతూ, ఒక కేసులో బెయిల్‌పై బయటకు రాగానే మరో కేసులో అరెస్ట్ చేస్తున్న పోలీసుల తీరును హైకోర్టు ప్రశ్నించింది. 2024లో ఘటన జరిగితే.. సంవత్సరం రెండునెలల తరువాత కేసు నమోదు చేయడంపై విస్మయం వ్యక్తం చేసింది. అప్పటికప్పుడు కేసు నమోదు చేసి ఆ వెంటనే అరెస్ట్ చేయడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. తురకా కిషోర్‌పై ఎన్ని కేసులు నమోదు చేశారు.. ఘటనలు ఎప్పుడు జరిగాయి.. ఎప్పుడు ఫిర్యాదు చేశారు.. ఎప్పుడు అరెస్ట్ చేశారు.. తదితర వివరాలను ఓ టేబుల్ రూపంలో





# సోమశిల సోమనాథేశ్వర స్వామి ఆలయంలో 15 శివాలయాల సముదాయం!

## 13వ శతాబ్దంలో సైన్యాధిపతి సోమనాథుడు బ్రాహ్మణుల కోసం సోమశిల గ్రామం ఏర్పాటు.! కృష్ణ ,తుంగభద్ర నదులు కలిసే సంగమ ప్రదేశం.! భక్తులకు పవిత్ర స్థలం.!




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సోమశిల సోమనాథేశ్వర స్వామి ఆలయం, తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉంది. ఈ ఆలయం కృష్ణానది ఒడ్డున ఉంది మరియు ఇది 15 శివాలయాల సముదాయంలో భాగం. ఈ ఆలయం చాలా పురాతనమైనది మరియు చారిత్రక ప్రాముఖ్యత కలిగి ఉంది. ఇక్కడ శివుడు సోమనాథేశ్వర స్వామిగా పూజలందుకుంటాడు. సోమశిల గ్రామం, కృష్ణానది ఒడ్డున ఉంది, ఇక్కడ 15 శివాలయాలు ఉన్నాయి. ఈ ఆలయ సముదాయం చారిత్రాత్మకంగా మరియు సాంస్కృతికంగా చాలా ముఖ్యమైనది. సోమశిల గ్రామాన్ని, 13వ శతాబ్దంలో సోమనాథుడు అనే సైన్యాధిపతి స్థాపించాడు. అతను హొయసల రాజు నరసింహ III కోసం పని చేసేవాడు. సోమనాథుడు ఈ ప్రాంతంలో ఒక అగ్రహారాన్ని (బ్రాహ్మణుల కోసం భూమి) ఏర్పాటు చేసాడు, అక్కడ దేవాలయాలను నిర్మించడానికి మరియు నిర్వహించడానికి వనరులను అందించాడు. సోమనాథేశ్వర స్వామి ఆలయం, కృష్ణ మరియు తుంగభద్ర నదులు కలిసే సంగమ ప్రదేశంలో ఉంది, ఇది భక్తులకు పవిత్ర స్థలంగా మారింది. పుష్కరాల సమయంలో, కార్తీక మాసంలో మరియు శివరాత్రి పండుగ రోజులలో ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు మరియు కార్యక్రమాలు నిర్వహిస్తారు.అత్యంత ప్రసిద్ధమైన మరియు ముఖ్యమైన ఆలయం శ్రీ లలిత సోమేశ్వర స్వామి ఆలయం, ఇది నది మధ్యలో ఉన్న ఒక ద్వీపంలో ఉంది. ఈ ఆలయం శివుని అత్యంత పవిత్రమైన 12 జ్యోతిర్లింగాలలో ఒకటిగా నమ్ముతారు..

**- యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్**

# అపార వనరులున్నాయ్..పెట్టుబడులతో ఏపీకి రండి

సిద్ధం చేశామన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో అభివృద్ధికి అనువైన వనరుల గురించి వివరించారు. కీలక కంపెనీలైన క్యాపిటాల్యాండ్ ఇన్వెస్టమెంట్ (ఇండియా), మండాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం వేర్వేరుగా ముఖాముఖి చర్చలు జరిపారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు , డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్‌షిప్స వంటి అంశాలపై క్యాపిటాల్యాండ్ ప్రతినిధులు సంజీవ్ దాస్‌గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంతో చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని వారికి సీఎం తెలిపారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల ద్వారా అభివృద్ధికి రూపొందించుకున్న ప్రణాళికలనూ వారితో పంచుకున్నారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నై మధ్య ఎయిర్‌పోర్టు ఎకనామిక్ కారిడార్ గురించి కూడా చర్చించారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో తాము 30- 35 శాతం పెట్టుబడులు పెట్టామని క్యాపిటాల్యాండ్ ప్రతినిధులు చంద్రబాబుకు తెలిపారు. రియల్ ఎస్టేట్,పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారు. మండాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థ సీఈవో మైక్ బార్క్‌లేతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయోడైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై చంద్రబాబు చర్చించారు. విశాఖ, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగాల్లో భాగస్వామ్యంతో వెళ్తే చక్కటి అవకాశాలు ఉంటాయని సీఎం తెలిపారు. సింగపూర్ గార్డెన్ సిటీ , జూపార్కు మోడళ్లను ఏపీలోనూ స్థాపించే అవకాశాలపై చర్చించారు. విశాఖలో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సీఎం కోరగా.. ఆ సంస్థ సుముఖత వ్యక్తం చేసింది. మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సీఎం సమావేశమయ్యారు. లేపాక్షి, ఒర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, రక్షణ, సివిల్ ఏరోస్పేస్ కారిడార్ ప్రాజెక్టులకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఇన్‌ఫ్రా, క్లీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలు పరిశీలిస్తామని కన్నన్ చెప్పారు. సింగపూర్ పర్యటన ముగించుకుని చంద్రబాబు బుధవారం రాష్ట్రానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఆయనకు సింగపూర్‌లోని తెలుగువారు ఘనంగా వీడ్కోలు పలికారు. 'జై సీబీఎన్'



అని నినాదాలు చేశారు. ఇక్కడి ప్రజల ఆదరాభిమానాలు మరువలేనివని సీఎం అన్నారు. పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హోల్డింగ్స్‌కు చెందిన పోర్ట్‌ఫోలియో డెవలప్‌మెంట్, కార్పొరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేశ్ ఖన్నాతో చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ సహకారాన్ని కోరారు. ఈ రంగంలో భాగస్వామ్యానికి, ఏపీఐఐసీతో జాయింట్ వెంచర్లకు టెమాసెక్ ఆసక్తి చూపింది. సమావేశంలో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఘటనలు, ఫిర్యాదులు, కేసులు, అరెస్టుల వివరాలు మా ముందుంచండి

(మొదటి పేజీ తరువాయి)

గుట్ట ఆలయాలకు ఈవోలుగా ఆర్జేసీ స్థాయి అధికారులు ఉండాలి. నాలుగు ఆర్జేసీ పోస్టుల్లో ఒక ఆర్జేసీ(పరిపాలన) పోస్టు భర్తీ కాగా ఐదేళ్లుగా ఒక్కరే ఇన్‌చార్జి హోదాలో కొనసాగుతున్నారు. వేములవాడ, భద్రాచలం, యాదగిరి గుట్ట ఆర్జేసీ క్యాడర్ ఆలయాలు. ఇప్పటి వరకు ఈ ఆలయాలకు ఆర్జేసీ స్థాయి అధికారుల నియామకం జరగలేదు. వేములవాడకు మొన్నటి దాకా డీసీ క్యాడర్ అధికారిని ఈవోగా కొనసాగించగా... ఇటీవలే రెవెన్యూ నుంచి ఆర్డీవోను డిప్యుటేషన్‌పై తీసుకుని బాధ్యతలు అప్పగించారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి కూడా ఆర్డీవో.. ఈవోగా కొనసాగుతున్నారు. కాగా భద్రాచలం ఈవో మంగళవారం పదోన్నతి పొందారు. యాదగిరిగుట్టకు తొమ్మిదేళ్లు ఈవోగా పనిచేసిన గీతారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బాధ్యతల నుంచి తప్పుకున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దేవాదాయ శాఖ కమిషనర్/డైరెక్టర్ గుట్ట ఈవోగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇక దేవాదాయ శాఖలోకి ఇతర విభాగాల నుంచి డిప్యుటేషన్ల రద్దు, సీనియార్టీ సమీక్షించి అర్హులందరికీ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల జేఏసీ సమావేశంలో చర్చించింది. విషయం దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్‌రావు దృష్టికి వెళ్లగా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నెల రోజులైనా సమావేశం ఏర్పాటు చేయకపోవడం, సమస్యల పరిష్కారానికి సమీక్షలు జరపకపోవడాన్ని సిబ్బంది తప్పుబడుతున్నారు.

# ఘటనలు, ఫిర్యాదులు, కేసులు, అరెస్టుల వివరాలు మా ముందుంచండి

(మొదటి పేజీ తరువాయి)

తమ ముందుంచాలని పల్నాడు జిల్లా ఎస్పీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 4కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ జగడం సుమతి ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. గుంటూరు జిల్లా జైలు నుంచి విడుదలైన తన భర్త తురకా కిషోర్‌ను పల్నాడు జిల్లా రెంటచింతల పోలీసులు అక్రమంగా నిర్బంధించారని, తన భర్తను కోర్టు ముందు హాజరుపరిచేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ తురకా సురేఖ బుధవారం హైకోర్టులో అత్యవసరంగా లంచ్‌మోషన్ రూపంలో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ రఘునందన్‌రావు ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ న్యాయవాది సానేపల్లి రామలక్ష్మణరెడ్డి వాదనలు వినిపిస్తూ.. తురకా కిషోర్‌పై ఒకదాని వెంట మరొకటి కేసులు పెడుతూనే ఉన్నారని చెప్పారు. ఒక కేసులో బెయిల్ వస్తే మరో కేసులో అరెస్ట్ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 12 కేసులు నమోదు చేశారన్నారు. బుధవారం ఉదయం కిషోర్ గుంటూరు జిల్లా జైలు నుంచి బయటకు రాగానే రెంటచింతల పోలీసులు తీసుకెళ్లారని చెప్పారు. పోలీసుల తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) విష్ణుతేజ వాదనలు వినిపిస్తూ.. కిషోర్‌పై హత్యాయత్నం కింద మంగళవారం ఫిర్యాదు అందిందని, దాని ఆధారంగా కేసు నమోదు చేసి అతడిని అరెస్ట్ చేశామని చెప్పారు. అతడిని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ముందు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ సమయంలో ధర్మాసనం స్పందిస్తూ.. ఘటన ఎప్పుడు జరిగిందని ప్రశ్నించింది. గత ఏడాది ఏప్రిల్ 8న ఘటన జరిగిందని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది తెలిపారు. సంవత్సరం రెండునెలల తరవాత కేసు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేశారా.. అంటూ హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. కిషోర్‌పై ఎన్ని కేసులు నమోదు చేశారు.. ఎప్పుడు ఘటనలు జరిగాయి.. ఎప్పుడు ఫిర్యాదు చేశారు.. ఎప్పుడు అరెస్ట్ చేశారు.. తదితర వివరాలను టేబుల్ రూపంలో అఫిడవిట్ దాఖలు చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీని ఆదేశిస్తూ, విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జీవనరెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 30 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బొలిశెట్టి గంగారం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు తాటిపత్రి జీవన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దిండిగాల రామస్వామి, సోమ వెంకటేష్, సుందరగిరి గంగాధర్, దుంపల నర్సిరెడ్డి, నీలి మహేందర్, షేక్ ఇస్మాయిల్, షేక్ మాలిక్, మాధ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కందాడి నాగేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 30.. సికింద్రాబాద్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కందడి నాగేశ్వరెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి, పోచయ్య యాదవ్, శ్రీనివాస్ చారి తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఈత సరదలో ఎడమ కాల్వలో ఒకరు గల్లంతు



మిర్యాలగూడ. జూలై 30:- ఈత సరదా తో గ్రామ శివారులోని సాగర్ ఎడమ కాలువ వద్దకు వెళ్లిన స్నేహితులలో ఇద్దరు కాలువలో కొట్టుకుపోతుండగా సమీపంలోని రైతులు ఒకరిని కాపాడగా మరొకరు గల్లంతైన సంఘటన బుధవారం జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు కు చెందిన చౌగాని శంకర్ (38) తన స్నేహితులతో కలిసి జంక్ తండ సమీపంలోని సాగర్ ఎడమకాలువ వద్దకు వెళ్లారు. ఈతరాణి మృతుడు శంకర్ మెట్లపై నీటి అంచున కూర్చోగా, మిగిలిన స్నేహితులు సమీపంలో ఈత కొడుతున్నారు. ఈ క్రమంలో శంకర్ సడన్గా మెట్ల పై నుండి జారి కాలవలో పడిపోవటంతో గమనించిన అతని స్నేహితుడు మల్లేపల్లి రాకేష్ అతనిని కాపాడే ప్రయత్నం చేయగా, కొట్టుకుపోతున్న కంగారులో శంకర్ అతని గట్టిగా పట్టుకోవడంతో ఇరువురు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయారు. గమనించిన సమీప రైతులు కొందరు కాలువలో దిగి రాకేష్ ను ఒడ్డుకు చేర్చారు, శంకర్ కోసం వెతక అప్పటికే ప్రవాహ ఉధృతిలో గల్లంతయ్యాడు. సంఘటనపై సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. మృతునికి భార్య జ్యోతి, పది సంవత్సరాల లోపు వయసున్న పాప,బాబు ఉన్నట్లు బంధువులు తెలిపారు. ఈ సంఘటనపై ఎస్సై లక్ష్మయ్య ను వివరణ కోరగా ఈ సంఘటనపై ఇప్పటివరకు ఫిర్యాదు అందలేదని, గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# యువతకు నేడు ప్రధాన శత్రువు మానసిక ఒత్తిడి

### యువత మానసిక ఒత్తిళ్లను జయించాలి

### విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి నేటి యువత చదువు, ఉద్యోగం, సోషల్ మీడియా, ప్రేమ సంబంధాల ఒత్తిడితో లక్షల మంది యువత పసికంగా కృంగిపోతున్నారు, ఈ ఒత్తిళ్ళ నిర్లక్ష్యం వల్ల యువత డిప్రెషన్ కు లోనై డ్రగ్స్ వైపు నడిచే ప్రమాదం ఉంది లేదా ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం కూడా ఉంది అన్నారు, సైబర్ ఒత్తిడికి తలోగొద్దు యువత ఒత్తిళ్లను ఎదుర్కొనాలి దాని ముందు తలవంచ కూడదు నలుగురితో మాట్లాడాలి ఒంటరితనం కాదు నలుగురిలో తిరగాలి సమస్యలు పంచుకోవాలి, తల్లితండ్రులతో మిత్రులతో కలిసి సమయం ఎక్కువగా గడపాలి అన్నారు, ఒత్తిడిని తగ్గించుకోవడం కోసం ధ్యానం, యోగా, వ్యాయామం వంటివి చేయాలని తెలిపారు

# పోరుబాటలో పార్టీ సైతం

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. వచ్చే నెల 5, 6, 7 తేదీల్లో ఢిల్లీ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కార్యాచరణలో పాలుపంచుకోవాలని నిర్ణయించింది. మూడురోజుల పాటు కాంగ్రెస్ ముఖ్య నేతలంతా ఢిల్లీలోనే మకాం వేయనున్నారు. ఆగస్టు ఆరో తేదీన జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నాలో పార్టీ శ్రేణులు పాల్గొనేలా.. ప్రత్యేక రైలులో ప్రతి జిల్లా నుంచి కనీసం 50 మందిని పంపనుంది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. ప్రత్యేక రైలు ఈనెల ఆరో తేదీ ఉదయం కల్లా ఢిల్లీ చేరుకునేలా సమన్వయం చేయనుంది. ఢిల్లీలో పోరాటం నేపథ్యంలో రాష్ట్రంలో చేపట్టనున్న జనహిత పాదయాత్ర షెడ్యూల్‌ను కుదించారు. వాస్తవానికి ఈ నెల 31వ తేదీ నుంచి వచ్చే నెల ఆరో తేదీ వరకు ఆరు ఉమ్మడి జిల్లాల్లోని ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో జరగాల్సిన ఈ పాదయాత్రను వచ్చే నెల నాలుగో తేదీకి కుదించారు. నాలుగో తేదీ సాయంత్రం పాదయాత్ర ముగిసిన వెంటనే ముఖ్య నేతలు ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు, పీసీసీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులతో పాటు ముఖ్య నాయకత్వమంతా ఢిల్లీలోనే ఉండి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో భాగస్వాములు కావాలని పీసీసీ పిలుపునిచ్చింది. పార్టీ సంస్థాగత నిర్మాణం, పాదయాత్ర, ఢిల్లీ టూర్, నామినేటెడ్ పదవులపై చర్చించేందుకు కాంగ్రెస్ కీలక నేతలు బుధవారం సమావేశమయ్యారు. సీఎం నివాసంలో గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ పాల్గొన్నారు. వీలైనంత త్వరగా పార్టీ కమిటీల ఏర్పాటుపై చర్చించారు. నామినేటెడ్ పదవుల కోసం జిల్లా ఇన్‌చార్జుల నుంచి వచ్చిన జాబితాలను మీనాక్షి, మహేశ్‌గౌడ్‌లు ముఖ్యమంత్రికి అందజేశారు. ఆయన వీటిని పరిశీలించి తుది జాబితాను ఖరారు చేస్తారని, వారం, పది రోజుల్లో కార్పొరేషన్ డైరెక్టర్లు, బోర్డు సభ్యులను అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది.

## పంచాయతీల్లో నిధుల్లేక

## నిర్వహించే నాయకుడు లేక నీరసించిన గ్రామ పాలన

**పారిశుధ్యం, తాగునీటి నిర్వహణ అస్తవ్యస్తం**

**పదేండ్ల కిందటి పరిస్థితులు మళ్లీ ప్రత్యక్షం!**

**ఓటమి భయంతో బీసీ రిజర్వేషన్ల పేరుతో ఎన్నికలు వాయిదా**

**ప్రభుత్వంపై డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఫైర్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 19 నెలలకు పైనే అయ్యింది. రాజకీయ హ డావుడి తప్పితే గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులతోపాటు సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలు శూన్యం అని అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు ఒక్క పైసా ఇవ్వకపోగా..కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా రాకుండా చేస్తుందని ఆరోపించారు, పలుమార్లు గ్రామాల్లో సర్వే చేయించి ఓటమి భయంతో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది అన్నారు, ఫలితంగా జిల్లాలోని పంచాయతీల్లో పాలన పడకేసింది అన్నారు. కనీసం పారిశుధ్య సిబ్బందికి జీతాలు..ట్రాక్టర్లకు ఈఎంఐలు చెల్లించలేని దుస్థితి నెలకొన్నది. రోజురోజుకూ పెరిగిపోతున్న సమస్యలతో పదేండ్లుగా మాయమైపోయిన కష్టాలు నేటి కాంగ్రెస్ పాలనలో మళ్లీ ప్రత్యక్షమై పల్లె ప్రజల జీవితాలను ఆగమాగం చేస్తున్నాయి అని అన్నారు



## సరోజన దశదిన కార్యక్రమానికి

## హాజరైన - మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**సరోజన చిత్రపటానికి పూలమాలలు వేసి**

**నివాళులర్పించిన - మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేశెట్టి దశరథ తల్లి సరోజన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, ఈ కార్యక్రమంలో రాచకొండ రవీంద్ర చారి, గ్రామశాఖ భగీరథ ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్ రసాల వెంకటేష్ సాగర్, అధ్యక్షులు తెలంగాణ బిక్షం,ఉప్పల శీనివాస్, గుండమల్ల సతీష్,చిలువేరు శంకర్, రాచప్ప సమితి కన్వీనర్ బద్ధుల కృష్ణ కుమార్ యాదవ్, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు వీసం యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలు



మిర్యాలగూడ , జూలై 30:-( వార్త మిర్రర్) తల్లి పాల ప్రాధాన్యతను మహిళలకు, ప్రజలకు విస్తృతంగా వివరించేందుకు ఆగస్టు మొదటి వారంలో తల్లి పాలవారోత్సవాలు నిర్వహించనున్నామని నల్లగొండ జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి తెలిపారు. విలేఖరులతో మాట్లాడుతూ ఈ మేరకు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఈ నెల 30న మెమో జారీ చేశారనీ తెలిపారు. తల్లి పాలతో శిశు ఆరోగ్యంగా ఉంటారని, అదేవిధంగా తల్లి క్షేమంగా ఉంటుందని క్షేత్ర స్థాయిలో ప్రజలకు వారం రోజులు చైతన్య పరుస్తు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. చైతన్యం లేని కారణంగా సామాజిక పరిస్థితుల వల్ల తల్లి పాల ప్రాధాన్యతను గుర్తించలేక పోతున్నారని ఆమె తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్యారోగ్య శాఖ, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు హాస్పిటల్స్ సహకారం తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఆమె వెంట మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఉన్నారు.



## నిరుపేద చేనేత కుటుంబానికి

## మాచర్ల సంతోష్ కుమార్ ఆర్థిక సాయం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామం లో నిరుపేద చేనేత కార్మికుడు గుర్రం నర్సమ్మ అకాల మరణం చెందారు ఇట్టి విషయం తెలుసుకున్న కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్. వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందించారు,పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ కోయ్యలగూడెం గ్రామంలో ఏ పేద కార్మికునికి ఆపద వచ్చిన తనకు విషయం తెలిస్తే వచ్చి పరామర్శించి, తనకు తోచిన సహాయం చేసే మాచర్ల సంతోష్ కుమార్ ముందుంటాడని,అభినందించారు కార్యక్రమంలో కాలనీ వాసులు పొట్టబత్ని కృష్ణ,రచ్చ ఉపేందర్, తాటి శంకర్, పెంటి వెంకటేశం,ఎక్కల్ దేవి నర్సింహా,పుట్ట శ్రీకాంత్, పెంటి శ్రీనివాస్ పాల్గొన్నారు

## పేరుకేమో హైటెక్‌లో చూస్తే లోటెక్కు..

**పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు పట్టించుకోని అధికారులు.....**

**నేనే బస్తీ లీడర్ అన్ని చెప్పుకోవడం తప్ప చేసేదేమీ లేదు అంటున్న స్థానికులు...**



మాదాపూర్ వార్త మిర్రర్ : పేరుకేమో హైటెక్ లోనో చూస్తే లోటెక్కు అన్న విధంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట్ పరిస్థితి మాదాపూర్ డివిజన్ పరిధిలోని మెగా హిల్స్, కాకతీయ హిల్స్, వడ్డెర బస్తి , మొదులుకొని మూడవ గల్లి రామరాజు కాటన్ మెయిన్ రోడ్డు వరకు ఇదే దుస్థితి. నిరంతరం రద్దీగా ఉండే ప్రాంతం ప్రజాప్రతినిధులు తిరుగుతూ ఉండే ప్రాంతంలో నాలుగు రోజులు నుండి డ్రైనేజ్ లు నిండి రోడ్డుపై పారుతూ పొంగిపొర్లుతున్న పట్టించుకున్న నాధుడే లేడంటూ ప్రజలు వాపోతున్నారు. ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోతున్నారు ఉదయాన్నే స్కూలుకు వెళ్లే పిల్లలా నుండి ఐటీ ఎంప్లాయిస్, వ్యాపారులు మరియు పెద్దలు అదే మురికి నీటిలో ప్రయాణిస్తూ నానా తిప్పలు పడుతున్నారు. ఈ బస్తికి నేనే లీడర్ అని కొందరు చెప్పుకొని తిరిగే వారికి ఈ సమస్య వాళ్ళ కంటికి కనబడట్లేదా అని స్థానికులు మండిపడుతున్నారు. నీల బకాయిలు చెల్లించకపోతే నల్ల కనెక్షను మరియు డ్రైనేజ్ కనెక్షన్ కట్ చేస్తామని బెదిరించే అధికారులు మరి నాలుగు రోజులు నుండి డ్రైనేజ్ పొంగిపొర్లుతున్న పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు. వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం అయ్యేలా చూడమని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# యూరియా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**



మిర్యాలగూడ , జూలై 30:- (వార్త మిర్రర్) రైతులకు యూరియా కొరత తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో రెండవ వారం బుధవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణిలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పలు శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొన్నారు. వివిధ సమస్యల పరిష్కారం కొరకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు చేరుకొని ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అధికారులు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే గత ప్రభుత్వాల కంటే ముందుగానే సాగునీటిని విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. ఎరువుల కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్ చేయకుండా, ధరలు పెంచ, దుకాణదారులు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా నిరంతరం సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. తమ సమస్య ఏదైనప్పటికీ ప్రజావాణి కార్యక్రమం వద్ద ప్రత్యేక అప్లికేషన్లు సిద్ధంగా ఉన్నాయన్నారు.సమస్య చెప్తే దరఖాస్తులు వారే నింపి 15 రోజుల్లో సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేస్తారన్నారు.పికార్యక్రమం ద్వారా ప్రభుత్వ అధికారుల్లో కూడా జవాబుదారితనం పెరిగి సామాన్యులకు మేలు జరుగుతుంద న్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవ చేసేందుకే ఉన్నామని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, ఆర్టీసీ నల్లగొండ రీజనల్ మేనేజర్ కె.జానారెడ్డి, రెవిన్యూ డివిజన్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, వ్యవసాయ శాఖ ఇంచార్జి ఎడిఎ డి. సైదానాయక్, ఎంవిఐ ఎల్.వీరస్వామి, ఆర్టిసి డిఎం రామ్మోహన్ రెడ్డి, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, మిర్యాలగూడ వేములపల్లి, మాడ్గులపల్లి తహశీల్దార్లు సురేష్ కుమార్, పావని సరోజ, పుష్పలత, ఎంఇఓ ఎల్. బాలునాయక్, మున్సిపల్ మేనేజర్ జి.జ్ఞానేశ్వరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగో పాల్రెడ్డి, నాయకులు షేక్ అబ్దుల్లా, ఎన్ఎస్ ఐయు జిల్లా అధ్యక్షుడు ఎండీ. ఆరిఫ్ లు పాల్గొన్నారు.

## గట్టికొప్పుల ఆశయాలను సాధించాలి

**- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**



మిర్యాలగూడ , జూలై 30:- (వార్త మిర్రర్) అమరుల, సిపిఎం సీనియర్ నాయకులు గట్టికోప్పుల రాంరెడ్డి ఆశయ సాధనకై కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గట్టికోప్పల రామ్రెడ్డి ఆరో వర్ధంతి సందర్భంగా మండలంలోని తడకమల్ల గ్రామంలో ఆయన విగ్రహానికి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడకమళ్ల గ్రామానికి సుదీర్ఘకాలంగా సర్పంచిగా పనిచేసి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజా రవాణా విద్య వైద్య తరంగాలు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ఆస్పత్రులు నిర్మించారని చెప్పారు. మిర్యాలగూడ డివిజన్లో పార్టీ నిర్మాణం కోసం ఆయన ఎంతో కృషి చేశారని చెప్పారు. నిత్యం పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గాన్ని కార్యకర్తలు ఆచరణలో అమలు చేసి ఆశయాలను నెరవేర్చాలని కోరారు. పేద ప్రజల కోసం నిరంతరం ఎర్రజెండానే పోరాటాలు చేస్తుందని అన్ని వర్గాల ప్రజలు ఎర్రజెండాకు అండగా నిలబడాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పరశురాములు, సీనియర్ నాయకులు గాదె పద్మ, మాజీ సర్పంచ్, చినగని సైదమ్మ, వెంకటయ్య, సీనియర్ జర్నలిస్టు పుండరాచారి, నాయకులు చౌగాని వెంకన్న, పిల్లుట్ల సైదులు, ఉన్న%శీ% వెంకటేశ్వర్లు, గోవర్ధన, రమణ రెడ్డి, అరుణ, కరిమున్నిసా, పులమ్మ, ఊర్మిళ, శాఖ కార్యదర్శి నగేష్, లచ్చయ్య, పుల్లయ్య, శ్రీను, గుంట శ్రీను కుటుంబ సభ్యులు వినాయక రెడ్డి, వనజాత, శ్రీదేవి, రమాదేవి, జోయ పాల్గొన్నారు.

# బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

## నగర్ నార్త్ అసోసియేషన్ అధ్యక్షులు

## పోగుల రాంబాబు, కార్యదర్శి రాజేందర్ రెడ్డి



ఎల్బీనగర్, 30 జూలై:రాజకీయాలకు అతీతంగా బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చెప్పారు.బి.యన్.రెడ్డి డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీలో, ఎల్బీనగర్ నియోజకవర్గ శాసన సభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, వైదేహినగర్ నార్త్ కాలనీలో రోడ్ నెంబర్ 1లో చిన్నపిల్లల పార్కును ఏర్పాటు చేయించి నందుకు, రోడ్ నెంబర్ 12 లో ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటుకు జిహెచ్ఎంసి ద్వారా నిధులను మంజూరు చేయించినందుకు మరియు సాయిబాబా గుడి రోడ్డులో శివాలయం నుండి సాయిబాబా గుడి వెనుక వైపున ఉన్న ఆర్చి రోడ్డు వరకు సి సి రోడ్డు నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయించి, సిసి రోడ్డు నిర్మాణం నెలరోజుల్లో పూర్తి చేయించి అందరికి అందుబాటులోకి తెచ్చినందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, కార్యదర్శి బి. రాజేందర్ రెడ్డి లు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని, 118 జీవో ద్వారా కన్వేయన్స్ డీడ్స్ ను చివరి ఇంటి యజమాని వరకు ఇప్పించే బాధ్యత తనదేనని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు మాట్లాడుతూ వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులకు, 118 జీవో ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పొందిన ఓపెన్ ప్లాట్ యజమానులకు జిహెచ్ఎంసి ద్వారా ఇంటి పర్మిషన్ తీసుకొని వివిధ బ్యాంకుల ద్వారా వారు రుణాలు పొంది గృహప్రవేశాలు కూడా చేసుకోవడం జరిగిందని, ఇప్పుడు 118 జీవో ద్వారా లబ్ధి పొందిన యజమానులు మార్ట్ గేజ్ లోనులు తీసుకొని వారి పిల్లలను విదేశాలకు పంపించడం తో పాటు, ఇంటిలో శుభ కార్యములు జరుపుకొని ఆనందంగా ఉన్నారని గుర్తు చేశారు. వీటన్నిటిని పురస్కరించుకొని నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించడం మరియు కాలనీ అసోసియేషన్ తరపున మరియు కాలని వాసుల తరపున ధన్యవాదాలు తెలిపారు. కటిక రెడ్డి అరవింద్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనిల్ కుమార్ చౌదరి, లక్కరాజు ప్రశాంత్, ముద్ద గోని సుమన్ గౌడ్,ముద్ద గోని సతీష్ గౌడ్, సుధాకర్ యాదవ్, హనుమంత రావు మరియు కాలనీ అసోసియేషన్ కార్య నిర్వాహక సభ్యులు రాజేందర్ రెడ్డి, నాగరాజు, రామనాథ్ రెడ్డి, అన్నం రాజు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, ప్రసాద్ గారు, కృష్ణ, గారు, ఆదిత్య గారు, వేణుగోపాల్, ఈమని కృష్ణ, వెంకటేష్ గౌడ్, చక్రధర్, రాజన్, రాములు, ఎన్జీవోస్ కాలనీ కమిటీ సభ్యులు వర్ధిని, మహిళలు పాల్గొన్నారు. కార్యక్ర మానికి హాజరైన ఎమ్మెల్యే తో పాటు ప్రజా ప్రతినిధులకు, కాలనీ అసోసియేషన్ సభ్యులకు కాలనీ ప్రజలకు అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్టీసీ డిపోలో ఆక్యుపెన్సీ రేట్‌ను పెంచాలి

మిర్యాలగూడ జూలై 30:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో కిలో మీటర్ రాబడి, ఆక్యుపెన్సీ రేట్ ను పెంచాలని నల్లగోండ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కె.జానారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భం గా ముందున్న మహా ఛాలెంజ్‌పై ముఖ్యమైన సూచనలు చేశారు.శ్రావణమాసం ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందుగానే సన్నాహాలు చేసుకోవాలన్నారు. ఛార్జీలు చెల్లించే ప్రయాణికుల సంఖ్యను మెరుగుపరచడం చాలా అవసరమన్నారు.ప్రతిష్టను కాపాడు కునే విధంగా, ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. కండక్టర్లు, డ్రైవర్ల ప్రవర్తన ప్రయాణికుల పట్ల మర్యాదగా ఉండాలన్నారు. ముఖ్యంగా, అపఘాతాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా డిపోను ప్రమాద రహిత డిపోగా నిలుపుకోవాలన్నారు.టూరిజం ప్యాకేజీ గురించి ఎక్కువగా ప్రజలకు వెళ్లే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. సూచనలను పాటించి డిపో కిలో మీటర్ కు ఆదాయం (ఇపికె)ఆక్యు పెన్సీ రేట్ ని పెంచేందుకు కృషి చేయాలన్నారు.





## బిఆర్ఎస్ నాయకులు మన్నే ఇంద్రసేనారెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : చౌటుప్పల్ పట్టణం లక్కారంలోని ఎస్ ఎం ఆర్ కన్వెన్షన్ హాల్ లో సంస్థాన్ నారాయణపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నె ఇంద్రసేనారెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,సంస్థాన్ నారాయణపూర్ మాజీ సర్పంచ్, యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శికిలమెట్ల శ్రీహరి, పలు పార్టీల నేతలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## స్పోర్ట్స్ చైర్మన్ కి అభినందనలు తెలిపిన హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్

గచ్చిబౌలి వార్త మిర్రర్ : హాకీ అకాడమీ ని రంగారెడ్డి జిల్లాకు కేటాయించడం పట్ల హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేన రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. ఈ మేరకు భుధవరం హాకీ అధ్యక్షుడు కొండ విజయ్, జిల్లా ప్రతినిధులు కలసి హాకీ స్టిక్ అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. హాకీ జిల్లా అకాడమీని గచ్చిబౌలి స్టేడియం లో ఏర్పాటు చేయడం తో జిల్లాలో హాకీ మరింత పటిష్టం కావడం ఖాయమని తెలిపారు. తమ ప్రభుత్వం క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని శివసేన రెడ్డి తెలిపారు. అకాడమీకి 24 బాయ్స్, 24 గర్ల్స్ ఎంపిక చేసినట్లు తెలిపారు. హాకీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని, హాకీ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించాలని కొండ విజయ్ కోరారు. ఈ కార్యక్రమలో హాకీ రంగారెడ్డి సెక్రటరీ కె భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ పాండు రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా పల్లె శేఖర్ రెడ్డి..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 30

కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభ ఈనెల 29న వలిగొండ మండలంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ మహాసభలో యాదాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులుగా పల్లె శేఖర్ రెడ్డి ని ఎన్నుకున్నారు.గత 25 సంవత్సరాల నుండి విద్యార్థి సంఘం,చౌటుప్పల్ మున్సిపాలిటీ శాఖ కార్యదర్శిగా,చౌటుప్పల్ మండల పార్టీ కార్యదర్శిగా సేవలందించడం జరిగింది. పార్టీ జిల్లా నాయకత్వం తన సేవలను గుర్తించి జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక చేయడం జరిగింది. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఎన్నికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ పల్లె వెంకట్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,గోదా శ్రీరాములు,కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 30 :ఽ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 1/08/2025 శుక్రవారం రోజున ఉదయం10:00 గంటలకు కుంకుమార్చన కార్యక్రమం చేయడం జరుగుతుంది.శ్రీ ఉమెన్స్ క్లబ్ తరుపున అన్ని పూజ సామాగ్రికి కూడా వారే ఏర్పాట్లు చేయడం జరుగుతుంది మహిళలు ఒక కొబ్బరికాయ తీసుకొని రాగలరు.ఈ కార్యక్రమానికి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కరుణ కటాక్షం పొందగలరు..




## కల్వకుర్తి డిపో నుండి తలకొండపల్లి కి బస్సు సౌకర్యం కల్పించాలి

### - డిపో మేనేజర్ సుభాషినికి వినతి పత్రం అందజేసిన చెరుకు మణికంఠ

కల్వకుర్తి జూలై 30 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి బస్ డిపో మేనేజర్ సుభాషినికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ వినతి పత్రం అందజేశారు.బొమ్మరాజుపల్లి గ్రామం నుండి తలకొండపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.కల్వకుర్తి డిపో నుండి బొమ్మరాజు పల్లి మీదుగా ఖానాపూర్ గ్రామం నుంచి వయా ఆమనగల్ మీదుగా హైదరాబాదుకు ప్రత్యేకమైన బస్సు కల్పించాలని బొమ్మరాజు పల్లి గ్రామస్తులకు మరియు చుట్టు పక్కన ఉన్న గ్రామాలకు ఇది నిరంతరం పని నిమిత్తం తిరుగుతూ ఉంటారు.కావున ప్రజల ఇబ్బందులను గుర్తించి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ బి. మన్యం,అయోధ్య తదితరులు ఉన్నారు.

# లక్ష్యంపై గురి పెడితే ఉన్నతస్థాయికి ఎదుగుతారు..

### జీనియస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 30 : విద్యార్థులు లక్ష్యంపై గురి పెడితే ఉన్నత స్థాయిని సాధించగలరని జీనియస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సౌజన్యంతో చౌటుప్పల్ పురపాలిక తంగడపల్లి, మండల పరిధిలోని దేవలమ్మ నాగారం లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఇంద్రజాల ప్రదర్శనను వ్యక్తిత్వ వికాస శిక్షణ మిలితం చేసి నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కులము, మతం, పేదరికం ప్రతిభకు అడ్డు కాదని,ఎంతోమంది క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని వివరించారు.మనిషి మెదడు కోటి కంప్యూటర్లతో సమానమని,ఎంతో శక్తివంతమైన మెదడును సరైన విధంగా ఉపయోగించుకుంటే అద్భుతాలు సాధించవచ్చునని తెలిపారు.ఎవరికైనా రోజుకు 24 గంటల సమయమే ఉంటుందని,దాన్ని సక్రమంగా ప్రణాళిక ప్రకారం వినియోగించుకోవాలని సూచించారు. సెల్ ఫోను వినియోగం సమయాన్ని తినేస్తుందని,దానికి బానిసైతే జీవితం నరకంగా మారుతుందని హెచ్చరించారు .సిగరెట్టు,గుట్కా, మద్యం అలవాటు ఎన్నో జీవితాలను నాశనం చేస్తుందని ఉదాహరించారు. విద్యార్థి జీవితం ఎంతో విలువైందనీ చెప్పారు.భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేదరికం నుంచి ప్రపంచం గౌరవించే స్థాయికి ఎదిగారని,ఆయన చెప్పినట్టుగా విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలని వాటిని సాధించేవరకు విశ్రమించకూడదని తెలిపారు. ప్రపంచంలో ఒక మనిషిని పోలిన మనిషి మరొకరు ఉండరని నీకు నువ్వే ప్రత్యేకమని, ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు జన్మభూమికి తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని సూచించారు. మండల విద్యాధికారి గురువారావు, ప్రధానోపాధ్యాయురాలు ధీరావత్ భార్గవి, లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చైర్మన్ తీరందాసు జగన్నాథ్, కార్యదర్శి ఎండి అతహర్ పాష, కోశాధికారి చిలువేరు మంగయ్య, లయన్స్ కటకం ప్రశాంత్, సంపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు..

# హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ కరపత్రం విడుదల చేసిన అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి

### ఆగస్ట్ 1 నుంచి 3 వ తేదీ వరకు వస్త్ర ప్రదర్శన



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : ఆగస్ట్ 1 నుంచి 3 వ తేదీ వరకు చేనేత వస్త్ర ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళా విభాగం ప్రెసిడెంట్ గుంటక రూప సదాశివ్ పద్మశాలి భవన్ లో వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సహకారంతో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. మహిళా విభాగం ప్రెసిడెంట్ , ఎక్స్పో నిర్వా హకులు గుంటక రూప సదాశివ్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లో దాదాపు 8 రాష్ట్రాల నుండి వస్త్ర వ్యాపారస్తులు పాల్గొంటారని , అలాగే వివిధ రకాల అయిన వస్త్రాలతో పాటు నేత వస్త్రాలు పోచంపల్లి , గద్వాల్ , నారాయణపేట , మంగళగిరి , ధర్మవరం, కంచి, ఉప్పాడ , ఇల్కల్ , సిద్దిపేట గొల్లభామ చీరలు కూడా ప్రత్యేక ఆకర్షణ నిలుస్తాయని అన్నారు. రెండవ సారి ఎక్స్పో నిర్వహించబోతున్నందుకు చాల సంతోషంగా ఉందని, గతంలో కంటే ఈ సారి మరిన్ని స్టాల్స్ పెరిగాయని దసరా , దీపావళి పండగల ముందు ఇలాంటి ఎక్స్పో ద్వారా వ్యాపారస్తులు నాణ్యత తో కూడిన వస్త్రాలు అందించడంతో పాటు కొనుగోలుదారులకు అతితక్కువలో లభించే విధంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మార్కెటింగ్ పరంగా చేనేత వస్త్రాలు మంచి గుర్తింపును తెచ్చుకున్నాయని , ప్రతిఒక్కరు చేనేత వస్త్రాలను ధరించడం పట్ల సంతోషంగా ఉందని, ఈ ఎగ్జిబిషన్ ను అందరు వినియోగించుకొని చేనేత రంగాన్ని , చేనేత కళాకారులను ఆర్థికంగా ప్రోత్సహించడంలో తోడ్పాటు అందించాలనీ అం దరికి మనవి చేస్తున్నాని అన్నారు. వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ బర్రెంకల మధుసూదన్ , యు వజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ , తెలంగాణ ప్రాంత పద్మశాలి ఉపా ధ్యక్షులు గుర్రం శ్రవణ్ కుమార్ , జనరల్ సెక్రటరీ మాచర్ల రామ్ చందర్ , తెలంగాణ ప్రాం త మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్స్ కైరంకొండ స్వరూప , బోడ నిర్మల , జనరల్ సెక్రటరీ లు చిన్నకోట్ల సప్నా రాజ్ , మదూర్ శశికళ , ట్రెజరర్ నోముల రేఖ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.

కల్వకుర్తి జూలై 30 వార్త మిర్రర్ ప్రతినిధి:- బిజెపి గెలుపే లక్ష్యంగా సాగుతుంది. బీజేపీ సీనియర్ నాయకులు మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు రహ్మత్ తుళ్ళ,బీజేపీ కల్వకుర్తి మండలం ఉపాధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో 128 బూతు అధ్యక్షులుగా ఎద్దులపల్లి వెంకటయ్య, 129 బూతు అధ్యక్షులుగా రంగన్నని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి జడ్పిటిసి బిజెపి కైవసం చేసుకోబోతుందని అన్నారు.

## ఖేల్ ఇండియ కిక్ బాక్సి%శీ%గ్ పోటీలొ ప్రతిభ చూపిన సహస్ర



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 30

ఖేల్ ఇండియ కిక్ బాక్సి%శీ%గ్ పోటీలొ ప్రతిభ చూపించిన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట్ కు చెందిన మంగళారపు శంకర్ జమున ల కుతురు సహస్ర జులై 26మరియు 27 తేదీ లోఎల్ బి స్టేడియం హైదరాబాద్ లో జరిగిన విమెన్స్ కిక్ భాక్సింగ్ ప్రజ్వల అస్మిత ఖీలో ఇండియ భాక్సి0గ్ యుబి 15 లో ప్రతిభ చూపింది. సౌత్ జోన్ ఖేలో ఇండియ పోటిలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్బంగా సహస్రను ఉపాధ్యాయులు, నాయకులు, గ్రామ ప్రజలు అభినందించారు.



## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం :- సైనిక గ్రూప్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 30 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని ప్రణుతి జూనియర్ కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాల పైన, బెట్టింగ్ యాప్స్, మొబైల్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి, ప్రతి ఒక్క విద్యార్థి కూడా డ్రగ్స్ మాయలో పడకుండా ఉండాలి. మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితుల్లో సేవించరాదు. బెట్టింగ్ యాప్స్ కి ప్రతి ఒక్కరు కూడా దూరంగా ఉండాలి అని మన భారతదేశం ను డ్రగ్స్ లేని సమాజంగా మనమంతా కలిసి నిర్మిద్దాం. మీ దృష్టికి మత్తు పదార్థాలను స్వీకరిస్తున్నట్టు ఎవరైనా కనిపిస్తే వెంటనే మీ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వండి, లేదంటే డయల్ తెలంగాణ పోలీస్ 112 కాల్ చేసి సమాచారాన్ని తెలపండి. అలాగే మిలటరీ జాబ్స్ కి తెలంగాణ స్టేట్ పోలీస్ జాబ్స్ కి ప్రిపేర్ అయ్యే ప్రతి ఒక్క అభ్యర్థికి కూడా మా సైనిక గ్రూప్ అండగా ఉంటుంది అని జగిత్యాల ఇంచార్జ్ పంచతి బాలరాజు తెలిపారు. ఈ సదస్సును పురస్కరించుకొని ఇటీవలే ఆర్మీ నుండి రిటైర్డ్ అయిన మాజీ సైనిక అధికారి భూపతిపూర్ గ్రామానికి చెందిన నూకల మల్లేశం ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి, మాజీ సైనిక అధికారి నూకల మల్లేష్, పోలీస్ కానిస్టేబుల్ మనోజ్, శ్రీ నేతాజీ యూత్ అధ్యక్షులు అస్లాం, నరేష్, మధు, రాజేందర్, వేణుగోపాల్, కే.శేఖర్, రాజశేఖర్, వినయ్, లెక్చరర్ బృందం పాల్గొన్నారు.



## లయన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబూరావు జన్మదినం పురస్కరించుకుని అన్న ప్రసాద పంపిణీ

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబూరావు జన్మదినం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ హైదరాబాద్ హెూప్ ఆధ్వర్యంలో లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 300 మంది స్థానికులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హెూప్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఘట్టమనేని బాబురావు జన్మదినం పురస్కరించుకుని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు , తమ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, బర్క మల్లేష్ యాదవ్, సింగదాసరి రాజశేఖర్, మారం వెంకట్, శాంతి భూషణ్ రెడ్డి, విష్ణు మూర్తి, రవీందర్, డాక్టర్ శ్రీనివాస్, మారం ప్రసాద్ మురళి తదితరులు పాల్గొన్నారు.



## బిడ్డల చేతిలో మోసపోయామని ప్రజావాణిలో ఫిర్యాదు

మిర్యాలగూడ, జూలై 30:-( వార్త మిర్రర్) బిడ్డ, కొడుకు చేతిలో మోసపోయామని ప్రత్యేక ప్రజావాణిలో పండు ముసలి దంపతుల మొరను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆలకించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బుధవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామపంచాయతీ ఆలగడప క్యాంపులో నివసిస్తున్న యాట్ల దుర్గమాంబ వృద్ధురాలు నడవలేని స్థితిలో ఉన్న భర్త యాట్ల నరసింహమూర్తి తాము మోసపోయామని ఫిర్యాదు చేశారు. వృద్ధదంపతుల వద్దకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ వెళ్లి స్వదస్తురితో వారి ఫిర్యాదును రాసి స్వీకరించారు. సర్వే నంబర్ 543/2లో ఉన్న 4.25ఎకరాల భూమిలో తనకున్న నలుగురు సంతానంలో పెద్ద కుమారుడు యాట్ల శ్రీనివాసరావు తన భార్య పేరిట 2 ఎకరాలు, కూతురు ఈదర భారతి అలియాస్ సుబ్బలక్ష్మి భర్త వీరభద్రరావు లు మోసపూరితంగా 2 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఉన్న భూమి కాస్త ఇద్దరు తీసుకున్నారని తమను పోషించడం లేదన్నారు. తమకు న్యాయం చేయాలని వారు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను వేడుకున్నారు. 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని వృద్ధ దంపతులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ హామీ ఇచ్చారు.

# యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన వన్ టౌన్, టూ టౌన్ సిఐలు మోతిరామ్, సోమ నర్సయ్య







మిర్యాలగూడ , జూలై 30:-( వార్త మిర్రర్) : చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడవత్ రవి నాయక్ కోరారు. చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ను బుధవారం సాయంత్రం వన్టౌన్ సీఐ మోతిరామ్, టూ టౌన్ సిఐ సోమ నర్సయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని ప్రధానంగా గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సెల్ఫోన్లో ఆయా యాప్ లలో బెట్టింగ్ వేసి డబ్బులను పోగొట్టుకుంటున్నారని తీరా అవమానాలు భరించలేక ప్రాణాలు తీసుకుంటున్నారని చెప్పారు. యువత చెడు అలవాటకు దూరంగా ఉండాలని ఉద్దేశంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్రను చేపట్టినట్టు తెలిపారు. ఈనెల 31న యువ చైతన్య సైకిల్ యాత్ర మిర్యాలగూడ మండలానికి చేరుకుంటుందని ఆయా గ్రామాలలో పర్యటించి రాత్రి మిర్యాలగూడలో బస చేస్తుందని తెలిపారు. ఆగస్టు 2వ తేదీన మిర్యాలగూడలో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సభకు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. వన్టౌన్ సిఐ మోతీరా మాట్లాడుతూ యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు డివైఎఫ్ఐ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుల్లో క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలన్నారు. డివైఎఫ్ఐ నాయకులు ఆశీర్వాదం,వదుద్ నాగేంద్రప్రసాద్, బాబునాయక్,, పల్లా భిక్షం, వధుద్, నాగరాజు, మోహన్,తదితరులు ఉన్నారు.



## అయోధ్య గ్రామంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 30: జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల ఆధార్ నమోదు, అప్డేట్ కొరకు ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆధార్ నమోదు కేంద్రం సూపర్వైజర్ గంట్యాల ప్రవీణ్ మాట్లాడుతూ 5- 7 సంవత్సరాల పిల్లలకు ఆధార్ అప్డేట్ కు ఎటువంటి ఛార్జీ లేకుండా ఉచితంగా ఆధార్ అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. 7 సంవత్సరాలు దాటిన విద్యార్థులకు సాధారణ రుసుముతో అప్డేట్, అదేవిధంగా గ్రామ ప్రజలు బయోమెట్రిక్ అప్డేట్, ఫోన్ నెంబర్, చిరునామా, పుట్టిన తేదీలో మార్పులు సాధారణ రుసుముతో చేయబడును అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అయోధ్య మాజీ గ్రామ సర్పంచ్ జీవన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్, ఉపాధ్యాయులు రాజ్ మహమ్మద్, శ్రీనివాస్ ఇతర ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ గంగజల, గ్రామ కారోబార్ రాజేందర్ మరియు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## వరి, మొక్కజొన్న పొలాలను సందర్శించిన పొలాస శాస్త్రవేత్తల బృందం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 30

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లో వరి, మొక్కజొన్న పొలాలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలాస శాస్త్రవేత్తల బృందం సందర్శించడం జరిగింది. అయితే చాలా రోజులనుండి వర్షాలు కురవడం వలన వరిలో ఉల్లికోడు రావడం జరిగింది. కావున రైతులు ఫిప్రోనిల్ 0.6గా గుళికలను ఎకరానికి 4 కిలోల చొప్పున బురద పదునులో 20 కిలోల ఇసుకలో కలుపుకొని చల్లుకోవాలి. అదే విధంగా మక్కలో కత్తెర పురుగు గమనించడం జరిగింది. దీని నివారణకు ఇమామేక్టిన్ బెంజాయేట్ 80గ్రా /ఎకరానికి పిచికారీ చేసుకోవాలి. ఈ సందర్భణలో శాశ్రవేత్తలు డా. పి. రవి, డా. కె. స్వాతి, వై. స్వాతి, యన్. సుమలత, ఏ. ఇ. ఓ. సతీష్, రైతులు ఎఫ్ పి ఓ చైర్మన్ అత్తినేని శంకర్, రైతులు బొజ్జ దేవేందర్, వెంకటేష్, రాజలింగం తదితరులు పాల్గున్నారు.



## ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ , జులై 30:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే స్టేషన్ లో బుధవారం ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని ఆపరేషన్ ముస్కాన్ టీం, రైల్వే పోలీసులతో కలిసి హమాలి కూలీలు, రైల్వే ప్రయాణికులకు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైల్వే పోలీస్ ఎస్ఐ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ఈ రోజుల్లో ఎక్కువ జరుగుతున్నదన్నారు. ముఖ్యంగా18 సంవత్స రాల లోపు బాల బాలికలు అక్రమ రవాణాకు గురవుతున్నారు. తల్లిదండ్రులు ప్రయాణ సమయంలో పిల్లల పట్ల చాల జాగ్రత్తగా ఉండాలని భద్రతను ఎప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఆపరేషన్ ముస్కాన్ టీం ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు ఇంటి నుండి బయటకు వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. వారి రక్షణ పట్ల వాళ్లే తగు జాగ్రత్తలు తీసుకుంటూ తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని ఎవరైనా మానవ అక్రమ రవాణాకు పాల్పడే అవకాశాలు ఉంటే వెంటనే పోలీస్ 100 ఫోన్ నెంబర్ గాని సమీపంలోని పోలీస్ లకు తెలియపరచాలని కోరారు. రైల్వే ఎస్ఐ పోలీసు సిబ్బంది, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం రాము, చైల్డ్ లైన్ టీం లక్ష్మణ్ పాల్గొన్నారు.



## ప్రజాపాలనాలో రేషన్ కార్డు పంపిణీ సువర్ణ అధ్యాయం

దేవరకొండ జూలై 30 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు స్థానిక మార్కెటింగ్ యార్డు లో నూతన రేషన్ కార్డులను దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ లబ్ధిదారులకు నూతనంగా రేషన్ కార్డు తీసుకున్న వారిలో దేవరకొండ మండలం జిల్లేపల్లి గ్రామానికి చెందిన గొట్టే వెంకటరమణ (రమ్య)-నాగరాజు లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక అభినందనలు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ వివాహ మై 8 సంవత్సరాలు గడుస్తున్న తమకు ఇంతవరకు రేషన్ కార్డు లేదని రేషన్ కార్డు లేకపోవడంతో వారు ప్రభుత్వ పరమైన పథకాలకు అనర్హులుగా ఉన్నామని రేషన్ కార్డు లేకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారని వారు వాపోయారు. ప్రస్తుతం ప్రజా పాలన లో భాగంగా నిరుపేద కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు ఇవ్వడం గొప్ప విషయమని వారు అన్నారు. అదేవిధంగా సన్న బియ్యం ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీలు కూడా ప్రభుత్వం అందజేస్తుందని ఈ ప్రజా ప్రభుత్వం నిరుపేదల కోసమేనని వారు అభిప్రాయపడ్డారు. వారితోపాటు గ్రామస్తులు సంకేపల్లి నరేష్ రెడ్డి పోతురాజు లింగయ్య యాదవ్ సంకేపల్లి అల్వాల్ రెడ్డి లీడర్ పద్మావతి తదితరులు ఉన్నారు..

## ఐఎఫ్ బి లో ముగిసిన వర్క్ షాప్....

### సర్టిఫికెట్లు ప్రదానం చేసిన డైరెక్టర్ వెంకట్ రెడ్డి

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : దూలపల్లి లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ సెంటర్లో "క్వాలిటీ ప్లాంటింగ్ మెటీరియల్ ప్రొడక్షన్ ఇన్ ఫారెస్ట్ నర్సరీ" అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ బుధవారంతో ముగిసింది. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ (ఎం ఓ ఈ ఎఫ్ సి సి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఐ ఎఫ్ బి డైరెక్టర్ ఇ.వెంకట్ రెడ్డి(ఐఎఫ్ఎస్) సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఎంతోకాలంగా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు సైతం తమ శిక్షణ తరగతుల్లో పాల్గొని అటవీ జాతి మొక్కలపై పూర్తి అవగాహన పెంచుకుంటున్నారన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన రైతులు తాము సొంతంగా నర్సరీలు ఏర్పాటు చేసుకొని నాణ్యమైన అటవీ జాతి మొక్కలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కాగితం, ఫర్నిచర్, ప్లైవుడ్ పరిశ్రమలకు కలప అవసరం చాలా ఉందని ఇందుకోసం అత్యంత వేగంగా పెరిగే కలప జాతులను తాము ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న అవసరాలకు ఐదు శాతం కూడా అడవుల నుంచి కలప అందడం లేదని కేవలం ఆగ్రో ఫారెస్ట్రీ మాత్రమే ఈ అవసరాన్ని తీర్చగలుగుతుందన్నారు. నేడు హర్యానా పంజాబ్ వంటి రాష్ట్రాలు కేవలం ఆగ్రో ఫారెస్ట్ ద్వారానే దేశం యొక్క అవసరాలను తీరుస్తున్న విషయాన్ని మన రైతులు గమనించాలన్నారు. తెలంగాణ భూములు అటవీ జాతి మొక్కలకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని, రైతులు ముందుకు వస్తే ఇక్కడే కలప ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు అవుతాయన్నారు. ఈ సందర్భంగా శిక్షణ అందుకున్న రైతులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ అటవీ జాతులు, పండ్ల మొక్కల పెంపకంలో తాము పొందిన శిక్షణ అత్యంత విలువైనదని హర్షం వ్యక్తం చేశారు. ఈ రంగంలో పనిచేస్తున్న సీనియర్ సైంటిస్టులతో తమకు శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు నర్సరీ నిర్వహణ అంటు మొక్కల తయారీ, చీడపీడల నివారణ వంటి అంశాలపై అత్యుత్తమ శిక్షణను అందించారన్నారు. తమ వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా భోజన వసతులతో పాటు ప్రయాణ చార్జీలు సైతం అందించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైంటిస్టులు డాక్టర్ స్వప్నెందు పట్నాయక్, డాక్టర్ పంకజ్ సింగ్,డాక్టర్ కే.శివ ప్రసాద్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుపేదల ప్రభుత్వమే ప్రజా పాలన

### 92 నూతన రేషన్ కార్డులను అందుకున్న తెలుగు పల్లి గ్రామస్తులు

### లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి

దేవరకొండ జూలై 30 వార్త మిర్రర్ ::దేవరకొండ మండలం తెలుగు పల్లి గ్రామానికి చెందిన 92 మంది లబ్ధిదారులకు ఉచిత రేషన్ కార్డులను పంపిణీ చేసిన గ్రామ మాజీ సర్పంచ్ దగ్గు యాదయ్య, మాజీ ఎంపీటీసీ ఏకుల వెంకటయ్య లు అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో సువర్ణ అధ్యాయం ఉచిత రేషన్ కార్డు పంపిణీ ప్రభుత్వం అమలుపరిచే ఆరు పథకాలలో ఉచిత రేషన్ కార్డు పంపిణీ కూడా ఒకటి వీటిని అమలు పరుస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తాజాగా అవకాశం కల్పించిందని తెలిపారు. రేషన్ కార్డుల స్థితిని పౌరసరఫరాల శాఖ వెబ్సైట్లో తెలుసుకోవచ్చుని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గత ప్రభుత్వాల నిరంకుశ నిర్లక్ష్యంతో నిరుపేదలు ప్రభుత్వపరమైన సంక్షేమ పథకాలు నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో పేదవారిని పట్ల గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని రేషన్ కార్డుల పట్ల ఏమాత్రం ఆలోచన చేయకుండా మరుగున పెట్టారని వారన్నారు. ప్రస్తుతం ప్రజా పాలనలో పేదవారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించే దిశగా మరింత మెరుగైన సంక్షేమ పథకాలతో ప్రభుత్వం పని చేయబోతుందని వారు తెలిపారు.రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వారితోపాటు గ్రామానికి చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.




## మహిళలు ప్రసవాల కోసం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బులను వృధా చేసుకోవద్దు..

### మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు

### ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షిత కాన్పులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 30 ప్రభుత్వ ఆసుపత్రిలోనే మహిళలకు సురక్షితమైన కాన్పులు జరుగుతాయని చౌటుప్పల్ మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ కాటంరాజు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు గత 6 నెలలగా ప్రతినెల గర్భిణీ స్త్రీల ఇంటికి వెళ్లి సాధారణ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియపరుస్తున్నట్లు వారు తెలిపారు. ఆపరేషన్ తో కలిగే ఆర్థిక, ఆరోగ్య నష్టం గురించి వారికి అర్థమయ్యేలా చెబుతున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ చెకప్ కు వెళ్లాలని వైద్యుల సలహా ప్రకారం మందులు, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు పండ్లు, పౌష్టికాహార కిట్లను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు రోగులకు అందుతాయన్నారు. మహిళలు ప్రసవాల కోసం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బులను వృధా చేసుకోవద్దని సూచించారు. గర్భం దాల్చిన మొదటి నెల నుంచి ప్రసవం వరకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకుంటే గర్భిణీ పేరున ప్రభుత్వ ఆర్థిక సహాయం కూడా అందుతుందని తెలిపారు. మండల వ్యాప్తంగా జరిగిన అమ్మకు భరోసా కార్యక్రమలలో మండల వైద్యాధికారి సిహెచ్ కాటమరాజు, డాక్టర్ సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి, ఎంపీడీవో సందీప్ కుమార్, డాక్టర్ నరేష్, సిడిపిఓ వెంకటరమణ, సువర్ణ, సూర్య కళ, శోభారాణి, సత్యనారాయణ, శశికళ, ఝాన్సీ, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు



## 200 పైన సంఖ్య గల పాఠశాలలకు అదనపు తెలుగు హిందీ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 30 : సర్దుబాటు, డిప్యూటేషన్, నియామకాల్లో, సర్దుబాటు, డిప్యూటేషన్స్ లలో 200 పైన సంఖ్య గల పాఠశాలలకు అదనపు తెలుగు, హిందీ, అన్ని సబ్జెక్టులకు పోస్టులు మంజూరు చేయాలని భూపతిపూర్ ఉన్నత పాఠశాల లో జరిగిన రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల హిందీ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం విరామ సమయంలో హిందీ ఉపాధ్యాయులందరు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులుకు ప్రాతినిధ్యం చేసారు. కాంప్లెక్స్ సమావేశం ను సందర్శించిన మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేసి పలు సమస్యలు దృష్టికి తీసుకపోయారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో హిందీ ని ప్రవేశపెట్టి తెలుగు, హిందీ పండితులను నియమించాలని అన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణీ, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పిఆర్టీయు మండల ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, వసంతరావు, సయిూద్ పాషా, జోంగోని రాజేశం, శంకరయ్య, నీలిమ, జంగిలి రాజేశం, కూరగాయల సురేష్, సుజాత, ధనలక్ష్మి, నారాయణ, రమేష్, గంగాధర్, మారుతి, నరహరి కాంప్లెక్స్ హిందీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

